PRGI No : TGMUL/25/A1386

తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

చీఫ్ ఎడిటర్ : పస్తం సైదులు, సంపుటి : 03 సంచిక - 350 పేజీలు - 08 శుక్రవారం 13 నవంబర్ 2026

తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నెల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

ఆసియాన్ సదస్సుకు మోడీ పర్యటన

- నవంబర్ 16 నుంచి 18 వరకు ఫిలిప్పీన్స్‌లో పర్యటన.. 23వ భారత్-ఆసియాన్ సదస్సు, 21వ తూర్పు ఆసియా సమావేశంలో పాల్గొననున్న ప్రధాని



తొలి అక్షరం/న్యూఢిల్లీ,నవంబర్ 11: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 16 నుంచి 18 వరకు ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో పర్యటించనున్నారు. 23వ ఆసియాన్-భారత్ సదస్సు, 21వ తూర్పు ఆసియా సదస్సులో ఆయన పాల్గొననున్నారు. ఈ మేరకు విదేశాంగ శాఖ తూర్పు విభాగం

మిగతా2లో...

జూన్ 2 నాటికి టిమ్స్ ఆస్పత్రులు సిద్ధం!

ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం డిసెంబర్‌లోగా పూర్తి చేయాలి

● వైద్యులు, సిబ్బంది నియామకాలకు ప్రత్యేక కార్యాచరణ.. ఆస్పత్రుల మధ్య సమన్వయంతో మెరుగైన వైద్య సేవలు ● అదనపు నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధం.. అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన ఆదేశాలు





తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 11:రాష్ట్ర ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిర్మిస్తున్న తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆస్పత్రుల పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నాటికి మూడు టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాలను పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. అదే సమయంలో ఉస్మానియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణాన్ని డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని నిర్దేశించారు. మిగతా2లో...

పెట్టుబడిదారుల రక్షణకు ప్రత్యేక చట్టం

- త్వరలో అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో బిల్లు ప్రవేశపెడతాం: చంద్రబాబు



2లో

హైదరాబాద్‌లో న్యూట్రిఫ్రెష్ విస్తరణ

- రూ.225 కోట్ల పెట్టుబడితో 150 ఎకరాల్లో ఆధునిక వ్యవసాయ క్షేత్రాలు

2లో

nutrifresh
Cultivating A Greener Tomorrow

డీఎస్సీ నియామకాల్లో నకిలీ ఈడబ్ల్యూఎస్ ధ్రువపత్రాలు!

1,500 మంది అనర్హులకు ఉద్యోగాలంటూ పిటిషన్.. పోలీసులకు హైకోర్టు ఆదేశం



తొలి అక్షరం/అమరావతి,నవంబర్ 11: డీఎస్సీ2025 నియామకాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్) కోటా కింద నకిలీ ధ్రువపత్రాలు సమర్పించి పలువురు ఉద్యోగాలు పొందారన్న ఆరోపణలపై హైకోర్టు స్పందించింది. ఈ వ్యవహారానికి

మిగతా2లో...

2035 నాటికి సంతోషకర రాష్ట్రంగా ఏపీ

- యువతకు ఉద్యోగాలతోపాటు ఆరోగ్యం, ఆనందం, ఆత్మవిశ్వాసం కల్పించడమే లక్ష్యం: నారా లోకేష్ - మహిళల ఆరోగ్యం, ఉపాధి, ఆర్థిక స్వావలంబనపై ఉపాసన కొణిదెలతో చర్చ



తొలి అక్షరం/విశాఖపట్నం,నవంబర్ 11:

2035 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఆరోగ్యవంతమైన, సంపన్నమైన, సంతోషకరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు వారు ఆరోగ్యంగా, సంతోషంగా, ఆత్మవిశ్వాసంతో జీవించే పరిస్థితులు కల్పించడం ప్రభుత్వ బాధ్యతని పేర్కొన్నారు.విశాఖపట్నంలో జరుగుతున్న

మిగతా2లో...

భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

● 21 మంది ఐపీఎస్ అధికారులకు స్థానచలనం.. హైదరాబాద్ సీపీగా మహేశ్ భగవత్ ● సజ్జనార్‌కు ఫైర్ అండ్ డిజాస్టర్ రెస్పాన్స్ బాధ్యతలు.. మహిళా భద్రత విభాగం డీజీపీగా సౌమ్య మిశ్రా



2లో

ఏపీలో 23 పట్టణ స్థానిక సంస్థలకు

ఎన్నికల నోటిఫికేషన్ జారీ

● 26న పోలింగ్.. 30న ఓట్ల లెక్కింపు
● మొదటి దశ పంచాయతీ ఎన్నికలకు నేడు నోటిఫికేషన్
● రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా



తొలి అక్షరం/అమరావతి,నవంబర్ 11: ఆంధ్రప్రదేశ్‌లో మిగిలిన 23 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఆయా పట్టణ ప్రాంతాల్లో తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. ఈ నెల 26న పోలింగ్, 27న అవసరమైతే రీపోలింగ్, 30న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన చేపట్టనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు.ఎన్నికలు జరగనున్న వాటిలో శ్రీకాకుళం, కాకినాడ, రాజమహేంద్రవరం, మంగళగిరితాడేపల్లి కార్పొరేషన్లు ఉన్నాయి. అలాగే ఆమదాలవలస, రాజాం, పాలకొల్లు, భీమవరం, తాడేపల్లిగూడెం, మిగతా2లో...

జూన్ 2 నాటికి టిమ్స్ ఆస్పత్రులు సిద్ధం!

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణ పనుల్లో జాప్యానికి తావులేకుండా నిర్దేశిత గడువులోగా అన్ని పనులు పూర్తి చేయాలని సూచించారు. గురువారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో వైద్యారోగ్య శాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం పలు కీలక నిర్ణయాలు, సూచనలు చేశారు. ఆస్పత్రుల నిర్మాణంతోపాటు వాటి నిర్వహణ, వైద్యులు, సిబ్బంది నియామకాలు, రోగులకు అందించే సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. భవనాలు సిద్ధమైన తర్వాత వైద్య సదుపాయాల కొరత లేకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించు కోవాలని ఆదేశించారు.**వైద్యుల నియామకాలకు ఒకే విధానం** మూడు టిమ్స్ ఆస్పత్రుల్లో వైద్యులు, ఇతర సిబ్బంది నియామకాలకు ఒకే విధమైన విధానాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆస్పత్రుల అవసరాలకు అనుగుణంగా సిబ్బందిని ఒకచోట నుంచి మరోచోటికి బదిలీ చేసుకునే వెసులుబాటు ఉండాలని తెలిపారు. సనత్‌నగర్ టిమ్స్‌లో వైద్యుల నియామక ప్రక్రియ పూర్తయ్యే వరకు అవసరమైన వైద్యులను బయటి నుంచి నియమించుకోవాలని ఆదేశించారు. ఆస్పత్రుల ప్రారంభానికి ముందే అవసరమైన వైద్యులు, నర్సింగ్, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. **నిమ్స్‌టిమ్స్ మధ్య సమన్వయం** నిమ్స్ ఆస్పత్రిలో పడకలు అందుబాటులో లేని పరిస్థితుల్లో రోగులను సనత్‌నగర్ టిమ్స్‌కు తరలించేలా రెండు ఆస్పత్రుల మధ్య సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు అందించేందుకు అవసరమైన విధివిధానాలను రూపొందించాలని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగుల రద్దీని తగ్గించడంతోపాటు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

నిధుల కొరత లేకుండా చర్యలుటిమ్స్ ఆస్పత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాలల అభివృద్ధికి అవసరమైన అదనపు నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. నిర్మాణాలు, వైద్య పరికరాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనలో నిధుల కొరత కారణంగా పనులు నిలిచిపోకూడదని తెలిపారు. ఆస్పత్రుల నిర్వహణ బాధ్యతలను సమర్థంగా చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణను పూర్తిగా ఔట్‌సోర్సింగ్ విధానంలో చేపట్టాలని సూచించారు.

హాజరుపై సాంకేతిక నిఘా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించేలా పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని సీఎం ఆదేశించారు. సిబ్బంది హాజరు నమోదుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు. రోగులకు పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన వైద్య సేవలు అందేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. నిర్ణయించిన గడువుల్లో నిర్మాణాలు పూర్తి చేయడంతోపాటు ఆస్పత్రులు పూర్తిస్థాయిలో పనిచేసేలా అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని అధికారులకు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో న్యూట్రిఫ్రెష్ విస్తరణ

తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 11:బెంగళూరు, చెన్నై నగరాల్లో 2028 మార్చి నాటికి సుమారు 150 ఎకరాల్లో వాతావరణ నియంత్రిత వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు కోసం రైతు భాగస్వాముల పెట్టుబడులతో కలిపి రూ.200 నుంచి రూ.225 కోట్ల వరకు వెచ్చించనుంది.ఈ పెట్టుబడుల్లో కంపెనీ సొంతంగా రూ.75 కోట్ల వరకు సమకూర్చుకో నుండగా, మిగిలిన మొత్తాన్ని రైతు భాగస్వాముల ద్వారా సేకరించనుంది. ప్రస్తుతం బెంగళూరులో 25 ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్న సంస్థ.. హైదరాబా ద్‌లోనూ కార్యకలాపాలను విస్తరిస్తోంది. 2027 మార్చి నాటికి హైదరాబాద్‌లో మరో 25 ఎకరాల్లో సాగు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అనంతరం 2028 మార్చి నాటికి మూడు నగరాల్లో కలిపి 150 ఎకరాలకు విస్తరించనుంది. **ఆధునిక సాగుకు ప్రాధాన్యం**ఈ ప్రాజెక్టులో భాగంగా మొక్కల పెంపకానికి ప్రత్యేక నర్సరీలు, పంట కోత అనంతరం ఉత్పత్తుల శుద్ధి, నాణ్యత విభజన, ప్యాకింగ్ కోసం ఆధునిక కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. పాలీహౌస్ హైడ్రోపోనిక్స్, నియంత్రిత వాతావరణంలో మట్టి ఆధారిత సాగు విధానాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. దీనివల్ల వాతావరణ మార్పుల ప్రభావం తగ్గడంతోపాటు ఏడాది పొడవునా నాణ్యమైన కూరగాయలు, ఆకుకూరలను పండించే అవకాశం ఉంటుంది.

రైతులకు, యువతకు ఉపాధి

న్యూట్రిఫ్రెష్ ప్రస్తుతం 100కు పైగా రకాల తాజా కూరగాయలు, ఆకుకూరలను స్విగ్గీ, జెప్టో, బిగ్‌బాస్కెట్, రిలయన్స్ ఫ్రెష్ వంటి సంస్థలకు సరఫరా చేస్తోంది. ప్రస్తుతం కంపెనీలో 833 మంది పనిచేస్తుండగా, వారిలో 65 శాతం మంది మహిళలే. విస్తరణతో వ్యవసాయం, రవాణా, నిల్వ, పంపిణీ రంగాల్లో మరిన్ని ఉపాధి అవ కాశాలు ఏర్పడనున్నాయి. దక్షిణ భారతదేశంలో రైతుల భాగస్వామ్యంతో ఆధునిక వ్యవసాయాన్ని ప్రోత్స హించడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యంగా సంస్థ పేర్కొంది.

2035 నాటికి సంతోషకర రాష్ట్రంగా ఏపీ

(మొదటి పేజీ తరువాయి)

సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా 'యంగ్ ఆంధ్ర.. థ్రైవింగ్ ఆంధ్ర' పేరుతో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో లోకేష్ పాల్గొన్నారు. అపోలో హాస్పిటల్స్ వైస్ చైర్మన్, యూఆర్ లైఫ్ వ్యవస్థాపకురాలు ఉపాసన కొణిదెల ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. విద్య, ఉపాధి, మహిళా సాధికారత, కుటుంబ విలువలు, ఆరోగ్యం, సాంకేతికత, పారిశ్రామికాభివృద్ధి తదితర అంశాలపై ఆమె అడిగిన ప్రశ్నలకు లోకేష్ సమాధానాలిచ్చారు. రాష్ట్రం గతంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పటికీ తిరిగి అభివృద్ధి పథంలో పయనిస్తోందని లోకేష్ చెప్పారు. ఆరోగ్య సమస్యలు వచ్చిన తర్వాత వైద్యులను సంప్రదించడం కంటే ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడంపై యువతలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మధుమేహం, రక్తపోటు వంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి నియంత్రించుకోవాలని సూచించారు.ప్రపంచవ్యాప్తంగా సుమారు 58 లక్షల మంది నర్సుల అవసరం ఉందని ఉపాసన పేర్కొనగా, వైద్యారోగ్య రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేలా యువతకు శిక్షణ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని లోకేష్ తెలిపారు. మహిళల్లో రక్తహీనత, ప్రసవానంతర సంరక్షణ, పిల్లల పెంపకం కారణంగా ఉద్యోగాలు వదిలేస్తున్న మహిళలను తిరిగి ఉపాధిలోకి తీసుకురావడం వంటి అంశాలపైనా చర్చించారు. పరిశ్రమలు, కార్యాలయాల్లో పిల్లల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తే మహిళలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు.కుటుంబానికి సమయం కేటాయించడం తనకు అన్నింటికంటే కష్టమని లోకేష్ సరదాగా వ్యాఖ్యానించారు. వీలైనప్పుడల్లా కుటుంబంతో గడిపేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు.

భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

21 మంది ఐపీఎస్ అధికారులకు స్థానచలనం..

హైదరాబాద్ సీపీగా మహేశ్ భగవత్

సజ్జనార్‌కు ఫైర్ అండ్ డిజాస్టర్ రెస్పాన్స్ బాధ్యతలు..

మహిళా భద్రత విభాగం డీజీపీగా సౌమ్య మిశ్రా



తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 11: తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖలో ప్రభుత్వం భారీ మార్పులు చేపట్టింది. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 21 మంది ఐపీఎస్ అధికారులకు స్థానచలనం కల్పిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కీలకమైన హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌గా మహేశ్ మురళీధర్ భగవత్‌ను నియమించింది. ఇప్పటివరకు సీపీగా పనిచేసిన వీసీ సజ్జనార్‌ను తెలంగాణ అగ్నిమాపక, విపత్తుల స్పందన, అత్యవసర సేవలు, పౌర రక్షణ విభాగం డీజీగా బదిలీ చేసింది. ఆయనకు ప్రత్యేక రక్షణ దళం (ఎస్పీఎఫ్) డీజీగా అదనపు బాధ్యతలు కూడా అప్పగించింది.జైళ్లు, దిద్దుబాటు సేవల డీజీపీగా ఉన్న డాక్టర్ సౌమ్య మిశ్రాను మహిళా భద్రత, షీ టీమ్స్, భరోసా విభాగాల డీజీపీగా నియమించింది. పోలీస్ ఆర్గనైజేషన్, లీగల్ విభాగాల అదనపు బాధ్యతలు కూడా ఆమెకు కేటాయించింది. స్వాతి లక్రాకు జైళ్ల శాఖ డీజీపీ బాధ్యతలు అప్పగించడంతోపాటు హోంగార్డ్స్ విభాగం అదనపు బాధ్యతలు ఇచ్చింది. చారు సిన్హాను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డీజీపీగా నియమిస్తూ, సీఐడీ బాధ్యతలను అదనంగా కొనసాగించింది.రవాణా రంగంలోనూ కీలక మార్పులు చేసింది. డాక్టర్ అనిల్‌కుమార్‌ను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించింది. ఇప్పటివరకు ఆర్టీసీ ఎండీగా ఉన్న వై. నాగిరెడ్డిని పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా బదిలీ చేసింది. విక్రమ్ సింగ్ మాన్‌కు గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాల ఆపరేషన్స్ డీజీపీ బాధ్యతలు అప్పగించింది. అకున్ సబర్వాల్‌ను శాంతిభద్రతల అదనపు డీజీపీగా నియమించింది. ఎం. స్టీఫెన్ రవీంద్రకు తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్ అండ్ రైల్ సేఫ్టీ బ్యూరో డైరెక్టర్ బాధ్యతలు కేటాయించింది.ఇక కార్తికేయను మల్టీజోన్-1 ఐజీగా, కే. రమేష్ నాయుడును రైల్వేస్ ఐజీగా, నారాయణ నాయక్‌ను మల్టీజోన్-2 డీఐజీగా నియమించింది. జి. చందన దీప్తికి జోన్-7 (జోగులాంబ) డీఐజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఎస్. చంద్రశేఖర్‌రెడ్డిని ఏసీబీ డైరెక్టర్‌గా నియమించింది. పోలీస్ శాఖతోపాటు నిఘా, రైల్వేలు, ట్రాఫిక్, శిక్షణ, పౌరసరఫరాల వంటి కీలక విభాగాల్లో ఈ మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జారీ చేసిన జీవో నంబర్ 1654 ద్వారా ఈ బదిలీలు అమల్లోకి వచ్చాయి.

ఆసియాన్ సదస్సుకు మోడీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

కార్యదర్శి రుద్రేంద్ర టాండన్ వివరాలు వెల్లడించారు.మూడు రోజుల పర్యటనలో భాగంగా ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్ ఆతిథ్యమిచ్చే విందులో మోడీ పాల్గొంటారు. అనంతరం ఆసియాన్-భారత్ సదస్సు, తూర్పు ఆసియా సదస్సు సమావేశాలకు హాజరవుతారు. పర్యటన సందర్భంగా వివిధ దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉంది. ఆసియాన్ కూటమిలో 11 దేశాలు సభ్యులుగా ఉన్నాయి.

ఈ ప్రాంతంతో భారత్‌కు ప్రస్తుతం సుమారు 122 బిలియన్ డాలర్ల వాణిజ్య సంబంధాలున్నాయి. ఆగ్నేయాసియా దేశాలతో వ్యూహాత్మ క భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడం, ప్రాంతీయ శాంతి, భద్రత, ఆర్థిక సహకారాన్ని పెంపొందించుకోవడంలో ఈ పర్యటన కీలకంగా మారనుంది. భారత్ అనుసరిస్తున్న 'యాక్ట్ ఈస్ట్' విధానంలో ఆసియాన్ దేశాలతో సంబంధాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని విదేశాంగ శాఖ వెల్లడించింది.

పెట్టుబడిదారుల రక్షణకు ప్రత్యేక చట్టం

తొలి అక్షరం/విశాఖపట్నం,నవంబర్ 11:రాష్ట్రంలో పెట్టుబడిదారులకు భరోసా కల్పించేందుకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభ కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. దీనికి సంబంధించిన ప్రాథమిక ప్రతిపాదన (కాన్సెప్ట్ నోట్) ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలిపారు.పెట్టుబడిదారుల అభిప్రాయాలు సేకరించిన అనంతరం త్వరలో జరగనున్న అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెడతామని చంద్రబాబు చెప్పారు. రాష్ట్ర శాసనసభ ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామని, దీనిని జాతీయ స్థాయి చట్టంగా రూపొందించి దేశంలోని అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని కేంద్ర మంత్రి పియూష్ గోయల్‌ను కోరారు.ప్రభుత్వాలు మారినప్పుడల్లా పరిశ్రమలకు కేటాయించిన భూములు, స్థలాలు, మంజూరు చేసిన రాయితీలు, అనుమతులను ఏకపక్షంగా మార్చుకుండా నిరోధించడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని ముఖ్యమంత్రి వివరించారు. పెట్టుబడిదారులకు స్థిరమైన విధానాలు, భరోసా కల్పించడం ద్వారా రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు ఆకర్షించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

ఏపీలో 23 పట్టణ స్థానిక సంస్థలకు

ఎన్నికల నోటిఫికేషన్ జారీ

(మొదటి పేజీ తరువాయి)

తణుకు, చింతలపూడి, గుడివాడ, తాడిగడప, పొన్నూరు, నరసరావుపేట, బాపట్ల, కందుకూరు, పొదిలి, కావలి, గూడూరు, అల్లూరు, శ్రీకాళహస్తి, బి.కొత్తకోట మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.ఈ నెల 14న ఎన్నికల అధికారులు నోటీసులు జారీ చేయనుండగా, 16వ తేదీ నామినేషన్ల దాఖలుకు చివరి గడువుగా నిర్ణయించారు. 17న నామినేషన్ల పరిశీలన, 19న ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన అనంతరం తుది అభ్యర్థుల జాబితా ప్రకటించనున్నారు. మేయర్లు, ఛైర్‌పర్సన్ల ఎంపికకు డిసెంబర్ 5, 6 తేదీల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించనున్నారు.ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎన్నికల కమిషనర్ ఆదేశించారు. నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో సీసీ కెమెరాలు, వీడియో రికార్డింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు స్పష్టం చేశారు.

డీఎస్సీ నియామకాల్లో నకిలీ ఈడబ్ల్యూఎస్ ధ్రువపత్రాలు!

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని పోలీసులను ఆదేశించింది.ఈడబ్ల్యూఎస్ కోటాలో సుమారు 1,500 మంది అనర్హ అభ్యర్థులు నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలకు ఎంపికయ్యారని ఆరోపిస్తూ కర్నూలు, నంద్యాల, కడప జిల్లాలకు చెందిన పలువురు హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని పిటిషన్‌లో కోరారు.కర్నూలుకు చెందిన ప్రతాపరెడ్డి మరో ఎనిమిది మందితో కలిసి ఈ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ల తరపున న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ వాదనలు వినిపించారు. విచారణ చేపట్టిన న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి తదుపరి విచారణను ఈ నెల 19కి వాయిదా వేశారు.

మురసు తుపాను నష్టాలపై కేంద్ర బృందం పరిశీలన

- నేడు బాపట్ల, ఏలూరులో పర్యటన.. రేపు పల్నాడు, తూర్పుగోదావరిలో పర్యటన



తొలి అక్షరం/అమరావతి, నవంబర్ 11:మురసు తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు ఏడుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం శుక్ర, శనివారాల్లో ప్రభావిత జిల్లాల్లో పర్యటించనుంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ చిత్తరంజన్ దాస్ నేతృత్వంలో ఈ బృందం పర్యటన సాగనుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.కేంద్ర బృందం రెండు గ్రూపులుగా విడిపోయి శుక్రవారం బాపట్ల, ఏలూరు జిల్లాల్లో పర్యటించనుంది. శనివారం మొదటి బృందం పల్నాడు జిల్లాలో, రెండో బృందం తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించి తుపాను వల్ల జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించనుంది. బాధితులతో మాట్లాడి నష్టానికి సంబంధించిన వివరాలను సేకరించనుంది.వ్యవసాయం, జలవనరులు, ఆర్థికం, రహదారులు, గ్రామీణాభివృద్ధి, విద్యుత్ శాఖలకు చెందిన అధికారులు, ఇస్రో శాస్త్రవేత్త ఈ బృందంలో ఉన్నారు. అర్నబ్ తుపాను నష్టాన్ని అంచనా వేసేందుకు గతంలో నియమించిన బృందాన్నే మురసు తుపాను నష్టాల పరిశీలనకు కేంద్రం పంపించింది. పర్యటన అనంతరం ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కేంద్ర బృందం సమావేశమై తమ పరిశీలన వివరాలను వెల్లడించే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు.

ఏఐతో ఎన్‌బీఎఫ్‌సీలపై సైబర్ దాడులు..మూలంలోనే అడ్డుకోవాలి

- టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖా గోయల్ ఐపీఎస్

- ఎన్‌బీఎఫ్‌సీలు,ఫిన్‌టెక్ సంస్థలు,ఆర్‌బీఐ అధికారులతో ఉన్నత స్థాయి భేటీ

- డబ్బు బదిలీ విధానాలు,ఏపీఐ లోపాలను ఎత్తిచూపిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో

- డైరెక్టర్ శిఖా గోయల్ ఐపీఎస్ కీలక ఆదేశాలు

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),నవంబర్ 12: దేశవ్యాప్తంగా నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్‌బీఎఫ్‌సీ), ఫిన్‌టెక్ సంస్థల చెల్లింపులు, రుణాల మంజూరు వ్యవస్థలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో జరుగుతున్న సైబర్ దాడులపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. బలహీనమైన సైబర్ భద్రత కలిగిన చిన్న ఎన్‌బీఎఫ్‌సీలను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు విరుచుకుపడుతున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోని టీజీసీఎస్‌బీ కార్యలయంలో ఎన్‌బీఎఫ్‌సీలు, ఫిన్‌టెక్ సంస్థలు, బ్యాంకులు, టెలికాం విభాగం (డిఓటి), ఆర్‌బీఐ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖా గోయల్, ఐపీఎస్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించి దిశానిర్దేశం చేశారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సి) నుంచి రుషి మెహతా వర్చువల్‌గా పాల్గొని పేఅవుట్ మెకానిజమ్స్, ఏపీఐల లోపాలు, వాటి నివారణపై చర్చించారు. **నేరగాళ్లు ఎలా మోసాలకు పాల్పడుతున్నారు?** చిన్న ఎన్‌బీఎఫ్‌సీల అంతర్గత విధానాలను, పేమెంట్ సిస్టమ్‌లను హ్యాకర్లు సుమారు 10 నుంచి 12 రోజుల పాటు నిశితంగా పరిశీలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వైట్‌లిస్ట్ చేసిన ఐడీలు, పేమెంట్ ఏపీఐ క్రెడెన్షియల్స్, కోడ్‌లోని లొసుగులను ఆసరాగా చేసుకుని అనధికారికంగా ప్రవేశిస్తున్నారు. ప్లాట్‌ఫామ్ ఇప్పటికే నమ్ముతున్న సర్వర్ల నుంచి దొంగిలించిన క్రెడెన్షియల్స్ వాడటం వల్ల వారి అభ్యర్థనలు అసలైనవిగానే కనిపిస్తాయి. ఆటోమేటెడ్ స్క్రిప్ట్‌ల ద్వారా సాధారణ బ్యాచ్ విండోస్‌కు వెలుపల పేఅవుట్ రిక్వెస్ట్‌లను పంపి, అదే బదిలీని చిన్న మొత్తాలుగా విభజించి ఫ్రాడ్ అలర్ట్స్ నుంచి తప్పించుకుంటున్నారు. ఆ డబ్బును నిమిషాల వ్యవధిలో బల్క్ ట్రాన్సాక్షన్ల ద్వారా మ్యూల్ అకౌంట్స్ (డబ్బు బదిలీకి వాడే నకిలీ ఖాతాలు)లోకి తరలించి కొల్లగొడుతున్నారు. **మోసాన్ని గుర్తించడమే కాదు..మూలంలోనే అడ్డుకోండి: శిఖా గోయల్** ఈ సమావేశంలో టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖా గోయల్ మాట్లాడుతూ.. మోసం జరిగిన తర్వాత నివేదించడంతోనే ఆర్థిక సంస్థల బాధ్యత ముగియదు.అసలు మూలంలోనే మోసపూరిత లావాదేవీలను నిరోధించడం, అనుమానాస్పద కార్యకలాపాలను రియల్ టైమ్‌లో గుర్తించడం, మ్యూల్ అకౌంట్ల ద్వారా నిధుల కదలికలను అడ్డుకోవడం మన ప్రధాన ప్రాధాన్యత కావాలి. కేవలం ఫిర్యాదు



చేయడం కాదు.. మూలంలోనే అణచివేయండి అని స్పష్టం చేశారు.అదేవిధంగా సంస్థలు క్రమం తప్పకుండా వీఏపీటీ (విఏపిటి) నిర్వహించుకోవాలి అని ఆమె సూచించారు. పేమెంట్, డిస్‌బర్స్ మెంట్ ఏపీఐలను మరింత భద్రపరుచుకోవడంతో పాటు రియల్ టైమ్ ఫ్రాడ్ డిటెక్షన్, వెలాసిటీ చెక్స్, ట్రాన్సాక్షన్ లిమిట్స్ ఏర్పాటు చేసుకోవాలి అని తెలిపారు.దాడి జరిగినట్లు గుర్తిస్తే వెంటనే ఆటోమేటెడ్ లోన్ డిస్‌బర్స్ మెంట్ సాఫ్ట్‌వేర్‌ను నిలిపివేయాలి (మాన్యువల్ మోడ్‌లోకి మారాలి). లోన్ డిస్‌బర్స్ మెంట్ అకౌంట్‌ను ఫ్రీజ్ చేయాలని బ్యాంకును కోరాలి. పెండింగ్‌లో ఉన్న ఏపీఐ కాల్స్‌ను క్లియర్ చేసి, సైబర్ సెక్యూరిటీ నిపుణులు తనిఖీ చేసి లోపాలను సరిదిద్దిన తర్వాతే సిస్టమ్స్‌ను రీస్టార్ట్ చేయాలి అని అన్నారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేయాలి లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలి అని తెలిపారు. దీనివల్ల డబ్బును తక్షణమే ఫ్రీజ్ చేసే అవకాశం ఉంటుంది. లబ్ధిదారుల బ్యాంకులు, ఐ4సీ అధికారులను అప్రమత్తం చేయాలి. సైబర్ ఘటనలపై ఆరు గంటల్లోగా సిఈ ఆర్టి-ఇన్ కు, నిబంధనల ప్రకారం ఆర్‌బీఐ దక్ష పోర్టల్ ద్వారా సమాచారం ఇవ్వాలి అని హై-రిస్క్ పేఅవుట్లకు సంబంధించిన పూర్తి రికార్డులను భద్రపరచాలి అని తెలిపారు. **తీసుకోవాల్సిన తక్షణ చర్యలు:** 1.అత్యంత కీలకమైన పేమెంట్ ఏపీఐల తక్షణ సమీక్ష. 2.మరింత పటిష్టమైన ఆటోమేటెడ్ ఫ్రాడ్ డిటెక్షన్ సిస్టమ్. 3 టీజీసీఎస్‌బీతో సమన్వయం కోసం 24 గంటలూ అందుబాటులో ఉండే సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్. 4.కేవలం మొత్తంపైనే కాకుండా, ప్రతి ఖాతాలో జరిగే లావాదేవీల సంఖ్యపై కూడా రోజువారీ పరిమితులు విధించడం. 5.మ్యూల్ అకౌంట్‌లకు సంబంధించిన సమాచారాన్ని సురక్షితంగా పంచుకోవడం.సైబర్ మోసాల బారిన పడిన బాధితులు ఆలస్యం చేయకుండా వెంటనే 1930 నంబర్‌ను సంప్రదించాలని లేదా www.cybercrime. gov.inలో ఫిర్యాదు చేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాల్లో ప్రతి నిమిషం ఎంతో కీలకమని ఆమె స్పష్టం చేశారు.

రాష్ట్రంలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీలు

- హైదరాబాద్ కొత్త సీపీగా మహేష్ మురళీధర్ భగవత్

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్12: తెలంగాణ రాష్ట్రంలో భారీ సంఖ్యలో ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం గురువారం రాత్రి కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పలు కీలక పోలీస్ విభాగాల బాధ్యతలను మారుస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జజు ఉత్తర్వులు వెలువరించారు. హైదరాబాద్ కొత్త పోలీసు కమిషనర్‌గా (సిపి): ప్రస్తుతం శాంతిభద్రతల (ఎల్ అండ్ ఓ) ఏడీజీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మహేష్ మురళీధర్ భగవత్ (ఐపిఎస్: 1995) నియామకం. ఇప్పటివరకు సీపీగా సేవలందించిన వి.సి. సజ్జనార్ (ఐపిఎస్: 1996) బదిలీ అయ్యారు.బదిలీపై వెళ్లిన వి.సి. సజ్జనార్‌కు అగ్నిమాపక, విపత్తు నిర్వహణ, సివిల్ డిఫెన్స్ (ఫైర్ అండ్ డిజాస్టర్ రెస్పాన్స్) డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు అప్పగింత.దీంతో పాటు ఎస్పీఎఫ్ (ఎస్పిఎఫ్) డీజీగానూ ఆయన పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తించనున్నారు. **ముఖ్య అధికారుల కొత్త స్థానాలు ఇవే:** డా. సౌమ్య మిశ్రా (ఐపిఎస్: 1994): జైళ్ల శాఖ డీజీగా ఉన్న ఈమెను.. మహిళా భద్రత, షీ టీమ్స్, భరోసా విభాగాల డీజీగా బదిలీ చేశారు. ఈమె పోలీస్ ఆర్గనైజేషన్ మరియు లీగల్ విభాగాల



డీజీగానూ అదనపు బాధ్యతలు చూసుకోనున్నారు. స్వాతి లక్రా (ఐపిఎస్: 1995): ఆర్గనైజేషన్ & హోంగార్డ్స్ డీజీగా ఉన్న ఆమెకు..జైళ్ల శాఖ (ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్) డైరెక్టర్ జనరల్ బాధ్యతలు అప్పగించారు. అలాగే హోంగార్డ్స్ డీజీగానూ అదనపు బాధ్యతల్లో కొనసాగుతారు.చారు సిన్హా (ఐపిఎస్: 1996): సీఐడీ, మహిళా భద్రత డీజీగా ఉన్న ఆమెను..యాంటీ కరెప్షన్ బ్యూరో (ఏసీబీ) డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. సీఐడీ డీజీగానూ ఆమె అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తారు.డా. అనిల్ కుమార్ (ఐపిఎస్: 1996): గ్రేహౌండ్స్, ఆక్టోపస్ (ఆపరేషన్స్) డీజీ స్థానం నుంచి.. ఆర్టీసీ (టిఎస్ఆర్టిసి) వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు.వై. నాగిరెడ్డి (ఐపిఎస్: 1997): ఆర్టీసీ ఎండీ బాధ్యతల నుంచి బదిలీ అయిన ఆయనకు..పౌరసరఫరాల శాఖ కమిషనర్, ఈవో ప్రిన్సిపల్ సెక్రటరీగా పోస్టింగ్ లభించింది. సివిల్ సప్లై కార్పొరేషన్ వీసీ అండ్ ఎండీగా, లీగల్ మెట్రాలజీ కంట్రోలర్‌గానూ అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు.విక్రమ్ సింగ్ మన్ (ఐపిఎస్: 1998): ఫైర్ సర్వీసెస్ డీజీ నుంచి బదిలీపై.. గ్రేహౌండ్స్ & ఆక్టోపస్ (ఆపరేషన్స్) డీజీగా నియమితులయ్యారు. పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ డీజీగానూ అదనపు బాధ్యతలు అప్పగించారు.ఎం. స్టీఫెన్ రవీంద్ర (ఐపిఎస్: 1999): పౌరసరఫరాల శాఖ నుంచి బదిలీ అయిన ఆయనకు.. తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్ అండ్ రైల్ సేఫ్టీ బ్యూరో (టీజీ-టిఎంఏఆర్ఎస్) డైరెక్టర్‌గా బాధ్యతలు కేటాయించారు.అకున్ సభర్వాల్ (ఐపిఎస్: 2001): పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఆయనను శాంతిభద్రతల(ఎల్ అండ్ ఓ) అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా నియమించారు. కోఆర్డినేషన్, టెక్నికల్ సర్వీసెస్ (టి - స్పార్క్) ఏడీజీగానూ అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తారు.వీరితో పాటు ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, కార్తికేయ, కె. రమేష్ నాయుడు, డి. జోయెల్ డేవిస్ తదితర పలువురు ఐజీలు, డీఐజీలు, ఎస్పీ స్థాయి అధికారులను కూడా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక బాధ్యత పాలకవర్గాలకే అప్పగించాలి

● జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన ప్రజాప్రతినిధులు ● సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చిన కలెక్టర్

తొలి అక్షరం/చౌటుప్పల్. నవంబర్ 12: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక బాధ్యత ప్రజలచేత నేరుగా ఎన్నుకోబడిన గ్రామ పాలకవర్గాలకే అప్పగించాలని కోరుతూ చౌటుప్పల్ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంత్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉపసర్పంచ్ సుర్కంటి శ్రీధర్ రెడ్డి ఈ అంశంపై ప్రత్యేకంగా చొరవ తీసుకొని వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులను సమీకరించి కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు.ప్రస్తుతం ఉన్న ఇందిరమ్మ కమిటీలను రద్దు చేసి, ప్రజలచేత



ఎన్నుకోబడిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో కూడిన పాలకవర్గాలకు లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను అప్పగించాలని వారు కోరారు. గ్రామాల్లో అర్హులైన పేద కుటుంబాలు ఎవరు, నిజమైన లబ్ధిదారులు ఎవరు అనే విషయాలపై స్థానిక పాలకవర్గాలకు పూర్తి అవగాహన ఉంటుందని, తద్వారా అర్హులకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందని వివరించారు.ఈ వినతిపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంత్ సానుకూలంగా స్పందించినట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు. ప్రజలచేత ఎన్నుకోబడిన పాలకవర్గాలకు లబ్ధిదారుల ఎంపిక బాధ్యత ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తంగళ్ల వెంకటేశం, ఉపసర్పంచ్ సుర్కంటి శ్రీధర్ రెడ్డి, వార్డు సభ్యులు నెట్టు అంజయ్య, మానే రవికుమార్‌తో పాటు మల్కాపురం, అంకిరెడ్డిగూడెం, కొయ్యలగూడెం, అల్లాపురం, గుండ్లబావి, పెద్దకొండూరు, జైకేసారం, తూప్రాన్‌పేట, మందోళ్లగూడెం గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.అలాగే మందోళ్లగూడెం, నేలపట్ల, తూప్రాన్‌పేట, గుండ్లబావి గ్రామాల ఉపసర్పంచులు, వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక బాధ్యత పాలకవర్గాలకే అప్పగించాలని కోరారు.

డిఫెన్సర్ సెక్యూరిటీ సర్వీసెస్ లైసెన్స్ రద్దు

● నిబంధనల ఉల్లంఘనతో ఇంటెలిజెన్స్ శాఖ చర్యలు

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు), నవంబర్ 12: కొవ్వూర్ విల్లా ఆర్కిడ్స్‌లో ఐదేళ్ల బాలుడి హత్య ఘటన నేపథ్యంలో డిఫెన్సర్ సెక్యూరిటీ సర్వీసెస్ లైసెన్స్‌ను తెలంగాణ కంట్రోలింగ్ అథారిటీ రద్దు చేసింది. సెక్యూరిటీ గార్డుల నియామకంలో పోలీస్ వెరిఫికేషన్, శిక్షణ వంటి తప్పనిసరి నిబంధనలు పాటించలేదని విచారణలో గుర్తించినట్లు అధికారులు తెలిపారు.పీఎస్ఏఆర్ చట్టం-2005, తెలంగాణ నిబంధనలు-2022 ఉల్లంఘించినందుకు ఈ చర్య తీసుకున్నట్లు అడిషనల్ డీజీపీ (ఇంటెలిజెన్స్) ప్రకటించారు. షోకాజ్ నోటీసుకు సంస్థ సంతృప్తికరమైన సమాధానం ఇవ్వకపోవడంతో లైసెన్స్ రద్దు చేసినట్లు వెల్లడించారు. ఏడు రోజుల్లో అసలు లైసెన్స్‌ను అప్పగించాలని, భద్రతా కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు.ఇతర ప్రైవేట్ సెక్యూరిటీ సంస్థలు కూడా గార్డుల పోలీస్ వెరిఫికేషన్, శిక్షణ, వైద్య అర్హతలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. సెక్యూరిటీ ఏజెన్సీలను నియమించుకునే వారు లైసెన్స్ వివరాలు, గార్డుల ధ్రువపత్రాలను తనిఖీ చేయాలని అధికారులు హెచ్చరించారు.

చౌటుప్పల్‌లో గడువు ముగిసిన ఆహార పదార్థాల విక్రయం!

● ఓ షాపులో డేట్ అయిపోయిన దాల్మోట్ ప్యాకెట్ గుర్తింపు..

వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి.

● ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టాలి!



తొలి అక్షరం/చౌటుప్పల్: నవంబర్ 12: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఓ షాపులో గడువు ముగిసిన దాల్మోట్ ప్యాకెట్ గుర్తించడం ఆందోళన కలిగిస్తోంది. ప్రజలు నిత్యం కొనుగోలు చేసే ఆహార పదార్థాల విషయంలో వ్యాపారులు తగిన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది. గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయించడం వల్ల వాటిని వినియోగించిన వారికి ఫుడ్ పాయిజనింగ్‌తో పాటు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.కావున వినియోగదారులు షాపుల్లో ఆహార పదార్థాలు కొనుగోలు చేసేటప్పుడు తయారీ తేదీ, గడువు తేదీని తప్పనిసరిగా పరిశీలించి తీసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా ప్యాకెట్లపై ముద్రించిన వివరాలను గమనించిన తర్వాతే ఆహార పదార్థాలను వినియోగించాలి. **ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించాలి!** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని కిరాణా షాపులు, ఇతర ఆహార పదార్థాల విక్రయ కేంద్రాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయిస్తున్నట్లు తేలితే సంబంధిత వ్యాపారులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజల ఆరోగ్యంతో చెలగాటం వద్దు.. ఆహార భద్రతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలి!

రైతు చేతిలో పంట ఉంది.. ప్రభుత్వ చేతిలో సమాధానం ఉందా?

● రైతుకు హామీలు కాదుడ పండించిన పంటకు కొనుగోలు కావాలి:

● ఢిల్లి మాధవ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చౌటుప్పల్ మండలం



తొలి అక్షరం/చౌటుప్పల్:నవంబర్ 12: రైతు తన రక్తాన్ని చెమటగా మార్చి, ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని పంట పండించాడు. నెలల తరబడి శ్రమించి పండించిన పంట చేతికొచ్చినప్పటికీ, దానిని విక్రయించుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొనడం ఆందోళన కలిగిస్తోందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఢిల్లి మాధవ రెడ్డి అన్నారు.పంట చేతిలో ఉందిడ రైతుల ఆశలు కళ్లలో ఉన్నాయి.. కానీ ప్రభుత్వం మాత్రం ఎందుకు మౌనంగా ఉంటోందని ఆయన ప్రశ్నించారు. రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి, వారికి రావాల్సిన డబ్బులను వెంటనే చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలు ఆచరణలో కనిపించాలని, రైతులను కొనుగోలు కేంద్రాల చుట్టూ తిప్పించకుండా పంట సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. రైతు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు.రైతుకు కావాల్సింది మాటల హామీలు కాదుడ పండించిన పంటకు గిట్టుబాటు ధర, సకాలంలో కొనుగోలు, వెంటనే చెల్లింపులు. రైతు కష్టానికి తగిన గుర్తింపు లభించినప్పుడే వ్యవసాయానికి నిజమైన గౌరవం దక్కుతుంది.

గ్రామ కాంగ్రెస్ కమిటీల రద్దు

● నూతన కమిటీల ఏర్పాటుకు కసరత్తు!

● బోయ దేవందర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చౌటుప్పల్ మండలం



తొలి అక్షరం/చౌటుప్పల్: నవంబర్ 12: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు చౌటుప్పల్ మండల పరిధిలోని గ్రామ కాంగ్రెస్ కమిటీలను రద్దు చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బోయ దేవేందర్ ప్రకటించారు.మండల పరిధిలోని 26 గ్రామ పంచాయతీలకు సంబంధించిన గ్రామ కాంగ్రెస్ కమిటీలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా నూతన కమిటీల ఏర్పాటుకు కసరత్తు ప్రారంభించినట్లు పేర్కొన్నారు.ఈ నెల 16వ తేదీ నుంచి మండలంలోని 26 గ్రామాల్లో నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు ప్రక్రియ చేపట్టనున్నట్లు వెల్లడించారు. గ్రామస్థాయిలో పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు నూతన కమిటీల్లో ప్రాధాన్యత కల్పించనున్నట్లు తెలిపారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఈడ్ల మస్తాన్ బాబు, ఆందోల్ మైసమ్మ దేవాలయ చైర్మన్ కంచర్ల అశ్విన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అర్ద వెంకటరెడ్డి, నూతన కార్యవర్గ సభ్యులు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పాపన్న గౌడ్ కమ్యూనిటీ భవన్ నిర్మాణ పనుల పరిశీలన



తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి నవంబర్ - 12: తెలంగాణ గౌడ సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కమ్యూనిటీ భవన్ పనులను సంఘం నాయకులు పరిశీలించారు. నిర్మాణ పనులు వేగంగా, పటిష్టంగా కొనసాగుతున్నాయని తెలిపారు.మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్ సహకారంతో స్థలం సాధించామని, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావు గౌడ్ సూచనలతో పనులు చేపడుతున్నామని నాయకులు పేర్కొన్నారు. బాలసాని విజయ్ గౌడ్ పర్యవేక్షణలో నిర్మాణం జరుగుతోందన్నారు. భావితరాలకు ఉపయోగపడేలా భవనాన్ని తీర్చిదిద్దుతామని తెలిపారు.పరిశీలనలో జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ గౌడ్, గౌరవాధ్యక్షుడు చిత్తలూరి నరసయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి మార్కం లింగయ్య గౌడ్, కోశాధికారి అంబాల వెంకటేశ్వర్లు గౌడ్, గడ్డం చంద్రరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఊడుగుల రంగమ్మకు పెండ్యాల హరిప్రసాద్ నివాళి



తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 12:నెక్కొండ పట్టణానికి చెందిన ఊడుగుల రంగమ్మ అకాల మరణం చెందడంతో ఆమె పార్థివదేహానికి నెక్కొండ సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుమారులు సారయ్య, సుధాకర్‌తో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాచకొండ రఘు, మార్కెట్ డైరెక్టర్లు బొమ్మెరబోయిన రమేష్ యాదవ్, ఎం.డి. ఖలీల్, వార్డు సభ్యులు విజేందర్ యాదవ్, విజయ ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి భాస్కర్ గౌడ్, ఈదునూరి ప్రభాకర్, డాక్టర్ కొంకాల సాంబయ్య, సుధాకర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల కోసం టిడబ్ల్యూజేఎఫ్ పోరాటం

● మామిడి సోమయ్య మార్గదర్శకత్వంలో సమస్యల పరిష్కారమే లక్ష్యం



తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి నవంబర్ - 12: జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, గౌరవప్రదమైన జీవనం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పోరాడుతోందని ఫెడరేషన్ ప్రతినిధులు తెలిపారు. వ్యవస్థాపకుడు మామిడి సోమయ్య ఆదేశాలు, మార్గదర్శకత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.అక్రిడిటేషన్ కార్డులు, ఆర్టీసీ బస్‌పాస్‌లు, రైల్వే ప్రయాణ సౌకర్యాలు, జర్నలిస్టుల సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తులు చేసినట్లు తెలిపారు. అవసరమైన సందర్భాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతూ హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగిస్తున్నామన్నారు.జర్నలిస్టుల మధ్య ఐక్యత పెంపొందించి, న్యాయమైన హక్కులు, సౌకర్యాలు సాధించడమే ఫెడరేషన్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు.

చౌక దుకాణంలో 76.76 క్వింటాళ్ల బియ్యం కొరత

- డీలర్‌పై 6-ఏ కేసు నమోదు: పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్



తొలి అక్షరం/చౌటుప్పల్: నవంబర్ 12:కామేపల్లి మండలం గరిడేపల్లిలోని రేషన్ దుకాణం నంబర్ 2223009ను జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్ గురువారం తనిఖీ చేశారు. స్టాక్ రికార్డులు, భౌతిక నిల్వలను పరిశీలించగా గత మూడు నెలలకు సంబంధించి 76.76 క్వింటాళ్ల సన్న బియ్యం కొరత ఉన్నట్లు గుర్తించారు.పేదలకు అందాల్సిన బియ్యాన్ని అక్రమంగా విక్రయించినట్లు గుర్తించిన నేపథ్యంలో డీలర్‌పై 6-ఏ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని హెచ్చరించారు.

వలిగొండ రోడ్డులో దుమ్ము నివారణకు

చైర్‌పర్సన్ తక్షణ చర్యలు!

● సమస్య తెలిసిన వెంటనే స్పందించిన మొగుదాల పావని రమేష్ గౌడ్.

● వ్యాపారులు, వాహనదారుల హర్షం



తొలి అక్షరం/చౌటుప్పల్:నవంబర్ 12: పట్టణంలోని వలిగొండ రోడ్డులో దుమ్ము సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ తక్షణ చర్యలతో ఊరట కల్పించారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా వెట్ మిక్స్ వేయడంతో వాహనాల రాకపోకల కారణంగా భారీగా దుమ్ము లేస్తూ స్థానిక వ్యాపారులు, వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను ఏఈతో పాటు స్థానిక వ్యాపారులు చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆమె మున్సిపల్ అధికారులను ఆదేశించి వాటర్ ట్యాంకర్ల ద్వారా రోడ్డుపై నీటిని పిచికారీ చేయించారు. దీంతో దుమ్ము తీవ్రత తగ్గి స్థానికులకు, వాహనదారులకు ఉపశమనం లభించింది.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను తెలుసుకున్న వెంటనే స్పందించి, ఆలస్యం చేయకుండా తక్షణ చర్యలు చేపట్టడంపై స్థానిక వ్యాపారులు, వాహనదారులు చైర్‌పర్సన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చైర్‌పర్సన్ చూపిన చొరవపై హర్షం వ్యక్తం చేశారు.





ఓర్రె సారయ్య కుటుంబానికి భూక్య రమేష్ పరామర్శ

తొలి అక్షరం/నెక్కొండ, నవంబర్ 12:నెక్కొండ మండలం బంజరపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఓర్రె సారయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్, నెక్కొండ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు భూక్య రమేష్ రాథోడ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాధిక, కాంగ్రెస్ నాయకులు పొన్నాల స్వామి, బోడ గణేష్, బోడ భాస్కర్, మాదాసి విక్రమ్, తాళ్ల సతీష్, గాలి లింగయ్య, ఓర్రె వీరన్న తదితరులు పాల్గొన్నారు.

కుప్రాభీ కుటుంబానికి దైద రవీందర్ ఆర్థిక సాయం



తొలి అక్షరం/రామన్నపేట, నవంబర్ 12: నకిరేకల్‌కు చెందిన షేక్ అబ్బాసాలి సతీమణి కుప్రాభీ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ఆమె భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు



తొలి అక్షరం/నెక్కొండ, నవంబర్ 12:నెక్కొండ మండలం అప్పలరావుపేట గ్రామానికి చెందిన తాళ్ల సమ్మయ్యఐలమ్మ కుమార్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంఘని సూరయ్య, సీనియర్ నాయకుడు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సర్పంచ్ మాదాసు రవి, మాజీ ఎంపీటీసీ యాసం బాలకృష్ణ, కారింగుల సురేష్, పొడిశెట్టి సత్యం, వీరభద్రం, గుద్దేటి దామోదర్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు ఘన స్వాగతం



తొలి అక్షరం/రామన్నపేట, నవంబర్ 12:ముంబై, భీవండి, సూరత్, నవీ ముంబై ప్రాంతాల్లో నివసిస్తున్న తెలంగాణ ఉద్యమకారులకు హైదరాబాద్‌లో ఘన స్వాగతం పలకనున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న తెలిపారు.మలిదశ తెలంగాణ ఉద్యమంలో వలస ప్రాంతాల్లో ఉంటూనే నిరసనలు, రాస్తారోకోలు, బండ్‌లు నిర్వహించి లాఠీ దెబ్బలు సైతం తిని ఉద్యమంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ నెల 12న మధ్యాహ్నం 2 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉద్యమ కమిటీతో సమావేశం నిర్వహించి, అనంతరం ఉద్యమకారులను సన్మానించనున్నట్లు తెలిపారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ స్వాగతం పలుకుతుందని అంజన్న వెల్లడించారు.

హన్మకొండలో నేపాలీటిబెటన్ స్వెటర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

- ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి: హన్మకొండలోని పాత మున్సిపల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన నేపాలీటిబెటన్ స్వెటర్ ఎగ్జిబిషన్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఏఐసీసీ సభ్యుడు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సంప్రదాయ పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శీతాకాలంలో నాణ్యమైన ఉన్ని దుస్తులను తక్కువ ధరలకు అందిస్తున్న నేపాలీ, టిబెటన్ వ్యాపారులను అభినందించారు. వారికి ప్రభుత్వపరంగా, వ్యక్తిగతంగా సహకారం అందిస్తానని తెలిపారు. ప్రజలు ఎగ్జిబిషన్‌ను సందర్శించి వస్త్రాలను కొనుగోలు చేయాలని కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, టిబెటన్ వూలెన్ మార్కెట్ అసోసియేషన్ సభ్యులు, పోలీసులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేను నిర్వాహకులు శాలువాలతో సత్కరించగా, టిబెటన్ సభ్యుల సంప్రదాయ నృత్యం ఆకట్టుకుంది.

స్వర్ణ పతక విజేత దీప్తికి ఎమ్మెల్యే ఘన సన్మానం

- యువ క్రీడాకారులకు దీప్తి ఆదర్శం: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి: జపాన్‌లో జరిగిన ఆసియా పారా గేమ్స్2026లో మహిళల 400 మీటర్ల టీ20 విభాగంలో 56.36 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని స్వర్ణ పతకం సాధించిన వర్ధన్నపేటకు చెందిన పారా అథ్లెట్ దీప్తి జీవంజిని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఘనంగా సన్మానించారు.హన్మకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దీప్తిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఆమె విజయం యువ క్రీడాకారులకు, ముఖ్యంగా పారా అథ్లెట్లకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దీప్తికి రావాల్సిన ప్రయోజనాలు అందేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దీప్తి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

చిన్నారులను ఆశీర్వదించిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి



తొలి అక్షరం/వరంగల్ ప్రతినిధి: నర్సంపేట పట్టణ బీజేపీ ఉపాధ్యక్షుడు కొండగట్ల నాగరాజు, సౌమ్య దంపతుల కుమార్తెలు గీతమనుశ్రీ, పూజశ్రీల ఒడినింపే వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి చిన్నారులను ఆశీర్వదించి, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, జూలూరి మనీష్ గౌడ్, కట్ల రాంచేందర్‌రెడ్డి, బానోత్ రమేష్, అచ్చ దయాకర్, కాసుల నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేకు వినతి

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసిన వాగ్య నాయక్ తండా సర్పంచ్



తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 12: నెక్కొండ మండలంలోని వాగ్య నాయక్ తండా గ్రామ అభివృద్ధి పనులపై నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని గ్రామ సర్పంచ్ భూక్య బాజుమిట్టు రాథోడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లావుడ్య తిరుమల్, చిట్టిబాబు, ఉపసర్పంచ్ బోడ భీమానాయక్, వార్డు సభ్యురాలు జాటోతు రజిత రవి, కాంగ్రెస్ నాయకుడు బట్టు రవి తదితరులు పాల్గొన్నారు.

విశ్వతేజను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు





తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 12: రెడ్లవాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బాదావత్ బాలాజీ కుమారుడు విశ్వతేజ అనారోగ్యంతో హనుమకొండలోని రోహిణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల అధ్యక్షుడు లావుడ్య తిరుమల్ చౌహన్ ఆసుపత్రికి వెళ్లి విశ్వతేజను పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విశ్వతేజ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు బోడ ప్రవీణ్‌కుమార్, బాదావత్ సోమ, భూక్య చిట్టిబాబు, మాలి దేవేందర్, బట్టు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గుండ్రపల్లి కట్టపై బోల్తా పడిన తవేరా...

● గుండ్రపల్లికి చెందిన వాహనంగా గుర్తింపు ● డ్రైవర్‌కు తప్పిన ప్రాణాపాయం ● గుంతలు, ప్రమాదకర మూల మలుపులతో తరచూ ప్రమాదాలు. ● కట్టకు మరమ్మతులు చేపట్టాలని స్థానికుల పలుమార్లు డిమాండ్.



తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 12: వరంగల్ జిల్లా నెక్కొండ నుంచి గుండ్రపల్లికి వెళ్తున్న క్రమంలో తవేరా వాహనం అదుపుతప్పి గుండ్రపల్లి కట్ట కిందకు దూసుకెళ్లి బోల్తా పడింది. ప్రమాదానికి గురైన తవేరా గుండ్రపల్లికి చెందినదిగా గుర్తించారు. ఈ ఘటనలో డ్రైవర్‌కు ప్రాణాపాయం తప్పింది. అయితే వాహనం పల్టీలు కొట్టింది. కట్టపై రహదారి సరిగా లేకపోవడం, గుంతలు, ప్రమాదకరమైన మూలమలుపులు ఉండటంతో తరచూ ప్రమాదాలు, రెండు బస్సుల ట్రాఫిక్ జాములు జనాలు ఇబ్బందులు పడుతున్న పలుమార్లు విజ్ఞప్తి చేసిన ఈ కట్టపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుండ్రపల్లి కట్ట రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

బూత్ గెలిస్తేనే పార్టీ గెలుస్తుంది

- ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి: రాణా ప్రతాప్ రెడ్డి



తొలి అక్షరం/వరంగల్ ప్రతినిధి: వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయి నుండి మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.బూత్ గెలిస్తేనే పార్టీ గెలుస్తుందని,ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేయాలని కోరారు.కార్యకర్తల కృషే పార్టీకి అసలైన బలం అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి,ప్రతీ ఇంటికీ చేరేలా చూడాలని ఆయన సూచించారు.అనంతరం పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ మాట్లాడుతూ...రాష్ట్ర,జిల్లా నాయకులు,మా నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి నాయకత్వ ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణంలో పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. 28వార్డ్ జూలూరి రోజా రాణి,నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచేందర్ రెడ్డి,ఎస్ టి మోర్చా జిల్లా అధ్యక్షులు బానోత్ రమేష్,జిల్లాకౌన్సిల్ మెంబెర్ గంగిడి మహేందర్ రెడ్డి,జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,పట్టణ జనరల్ సెక్రెటరీ సూత్రాలు సరిత,ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు,సినీయర్ నాయకులు గాదగోని అనిల్,బ్రహ్మచారి,రవీంద్ర చారి,అనిల్,అజీమ్,వీరన్న,బద్రు,రాజు,తప్పెట్ల సతీష్,పట్టణ నాయకులు, మోర్చా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,కార్యవర్గ సభ్యులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇంటర్ విలీన నిర్ణయాన్ని పునఃపరిశీలించాలి

- విద్యార్థుల భవిష్యత్తుతో ప్రయోగాలు చేయొద్దు: నలపరాజు రమేష్



తొలి అక్షరం/చౌటుప్పల్, నవంబర్ 12:2027-28 విద్యా సంవత్సరం నుంచి ప్రత్యేక ఇంటర్మీడియట్ విద్యా విధానాన్ని రద్దు చేసి, పాఠశాల విద్యలో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని బీఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు నలపరాజు రమేష్ డిమాండ్ చేశారు.ఈ నిర్ణయం అమలైతే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, అధ్యాపకుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. పేద విద్యార్థులకు విద్యావకాశాలు తగ్గకుండా చూడాలని, సైన్స్ ప్రయోగశాలలు, మౌలిక సదుపాయాలు ఎలా కల్పిస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు.విద్యా సంస్కరణలపై విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యారంగ నిపుణులతో విస్తృతంగా చర్చించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు మెరుగుపరచి, ఖాళీ పోస్టులు భర్తీ చేసిన తర్వాతే మార్పులపై నిర్ణయం తీసుకోవాలని రమేష్ కోరారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

- ప్రశ్నించే తత్వం, పరిశీలనా సామర్థ్యాన్ని అలవర్చాలి: హెచ్ఎం శ్రవణ్‌కుమార్





తొలి అక్షరం/నెక్కొండ, నవంబర్ 12: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే తత్వం, పరిశీలనా సామర్థ్యాన్ని పెంపొందించాలని అప్పలరావుపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్ అన్నారు.చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా పాఠశాలలో నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో విజ్ఞానంపై ఆసక్తి, తార్కిక ఆలోచనా శక్తిని పెంచుతాయన్నారు. పాఠశాల స్థాయిలో మార్త హర్షిణి, మహమ్మద్ సన, దలధుల యశ్వంత్ మండల స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.రెడ్లవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనూ హెచ్ఎం సురేష్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

- రామన్నపేటలో భారీ ప్లెక్సీ ఏర్పాటు.. గోడపత్రిక ఆవిష్కరణ



తొలి అక్షరం/రామన్నపేట, నవంబర్ 12:నవంబర్ 15 నుంచి నల్లగొండలో జరగనున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగా రామన్నపేటలో భారీ ప్లెక్సీ ఏర్పాటు చేసి, గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ.. మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభకు రైతులు, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. నాలుగు రోజులపాటు వ్యవసాయ ఉత్పత్తులు, ఆధునిక యంత్ర పరికరాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు వ్యవసాయ రంగ పరిరక్షణపై మహాసభల్లో చర్చించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం నాయకులు బోయిని ఆనంద్, గన్నెబోయిన విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో నాణ్యత పాటించాలి

- పనులను పరిశీలించిన ఎంపీడీవో రాములు

తొలి అక్షరం/రామన్నపేట, నవంబర్ 12: రామన్నపేట గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో రాములు పరిశీలించారు. పనుల పురోగతి, కూలీల హాజరు, మస్టర్లు, నాణ్యతను తనిఖీ చేసి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పనులను వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించడంతో పాటు తాగునీరు, నీడ వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీఓలు రఫీ, వెంకన్న, పంచాయతీ కార్యదర్శి సైదిరెడ్డి, కరోబార్ ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.



పర్వతగిరి ఎంపీడీఓ కార్యాలయంలో

సర్వసభ్య సమావేశం..

● పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి: పర్వతగిరి మండల ప్రజా పరిషత్ (ఎంపీడీఓ) కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరిగిన అభివృద్ధి,అభివృద్ధి పనులు,ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే చర్చించారు.ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజాప్రతినిధుల ద్వారా తెలుసుకొని,వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే గారు సూచించారు.అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సావిత్రి,కల్లెడ పాక్స్ చైర్మన్ పిన్నింటి అనిల్ రావు, చౌటపల్లి పాక్స్ చైర్మన్ అత్తి కుమారస్వామి,పర్వతగిరి సర్పంచ్ శంకర్,వివిధ గ్రామ సర్పంచులు,మార్కెట్ డైరెక్టర్లు,వార్డు మెంబర్లు, గ్రామశాఖ అధ్యక్షులు,మండల ముఖ్య నాయకులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నాం: ఎమ్మెల్యే శంకర్

● 750 మంది నిరుపేదలకు కొత్త పింఛన్లు మంజూరు ● షాద్‌నగర్ అభివృద్ధికి రూ.100 కోట్లతో మాస్టర్ ప్లాన్



తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 12: రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్‌పర్సన్ అగ్గనూర్ బసవేశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన చేయూత నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో వచ్చిన 803 దరఖాస్తుల్లో అర్హులైన 750 మందికి పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. గత పదేళ్లుగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రేషన్ కార్డులు, ఇళ్లు రాని అర్హులు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. నవంబర్ 19 నుంచి తెల్ల రేషన్ కార్డుదారుల పేద కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. షాద్‌నగర్ పట్టణ అభివృద్ధికి రూ.50 నుంచి 100 కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. అభివృద్ధి పనుల్లో పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి, వైస్ చైర్మన్ అందె మోహన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తాం: అందె మోహన్

- రెండో విడతలో మిగిలిన అర్హులకు న్యాయం చేస్తాం



తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 12: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ అన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీలో నూతన పింఛన్ల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పింఛన్ల మంజూరులో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడకుండా అర్హులకు న్యాయం చేసిందన్నారు. తన 14వ వార్డులో 38 మంది దరఖాస్తు చేసుకోగా, 28 మందికి పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లోనూ అర్హులైన వారికి పింఛన్లు అందించినట్లు పేర్కొన్నారు. ఏ కారణంతోనైనా అర్హులకు పింఛన్లు మంజూరు కాకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రెండో విడతలో అర్హులైన మిగిలిన వారికి పింఛన్లు అందేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అందె మోహన్ స్పష్టం చేశారు.

రైతు సంఘం జాతీయ మహాసభలను

జయప్రదం చేయాలి

- నీర్నేములలో గోడపత్రిక ఆవిష్కరణ

తొలి అక్షరం/రామన్నపేట, నవంబర్ 12:నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండలో నిర్వహించనున్న రైతు సంఘం 36వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ నీర్నేముల గ్రామంలో గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బోయిని ఆనంద్, మాజీ ఎంపీపీ నాగటి ఉపేందర్ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మహాసభలకు రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బండ జగన్‌మోహన్‌రెడ్డి, బోయిని మల్లేష్, రామచంద్రం, రమేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే శంకర్

● కేశంపేట మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం ● 131 మందికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ







తొలి అక్షరం/కేశం పేట, నవంబర్ 12: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం కేశంపేట మండలంలోని దేవునిగుడి తండా, రాగ్యతండా, చింతకుంటపల్లి, పాటిగడ్డ గ్రామాల్లో ఆయన పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేవునిగుడి తండా, చింతకుంటపల్లి, పాటిగడ్డలో నూతన రేషన్ దుకాణాలను ప్రారంభించి 131 మందికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. వీరిలో దేవునిగుడి తండాలో 40, చింతకుంటపల్లిలో 54, పాటిగడ్డలో 37 మంది ఉన్నారు. ఆయా గ్రామాల్లో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. రాగ్యతండాలో తాగునీటి సమస్య పరిష్కారానికి పైపులైన్, గేట్‌వాల్ మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. చింతకుంటపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్సీ సామాజిక భవనం, మహిళా సంఘాల భవన నిర్మాణానికి నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

నిమోనియాపై గర్భిణులు, బాలింతలకు అవగాహన

● పిల్లల్లో వ్యాధి లక్షణాలను గుర్తించి వెంటనే వైద్యులను సంప్రదించాలి ● చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి



తొలి అక్షరం/షాద్ నగర్,నవంబర్ 12: నిమోనియా వ్యాధిపై గర్భిణులు, బాలింతలు అవగాహన కలిగి ఉండాలని చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ స్రవంతి సూచించారు. ప్రపంచ నిమోనియా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు చిన్నపిల్లల్లో వచ్చే నిమోనియా వ్యాధి, దాని లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ నిమోనియా అనేది ఊపిరితిత్తులకు సోకే తీవ్రమైన ఇన్ఫెక్షన్ అని, దీనివల్ల ఊపిరితిత్తుల్లోని గాలి సంచుల్లో వాపు ఏర్పడి ద్రవం లేదా చీము చేరుతుందని వివరించారు. బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ కారణంగా ఈ వ్యాధి వస్తుందని, ముఖ్యంగా ఐదేళ్లలోపు పిల్లలు, రెండేళ్లలోపు శిశువులు, వృద్ధులు, పోషకాహార లోపం, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉందన్నారు. దగ్గు, జలుబు, జ్వరం, వేగంగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీ లోపలికి లాగబడటం వంటి లక్షణాలు కనిపిస్తాయని, తీవ్రమైన పరిస్థితుల్లో పెదవులు, నాలుక నీలం రంగులోకి మారుతాయని తెలిపారు.నిమోనియా నివారణకు పిల్లలకు జాతీయ టీకాల కార్యక్రమం ప్రకారం అన్ని టీకాలు వేయించాలని, న్యూమోకోకల్ కాంజుగేట్ టీకా (పీసీవీ) తప్పనిసరిగా వేయించాలని సూచించారు. శిశువులకు మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, పోషకాహారం అందించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, ఇళ్లలో దుమ్ము, పొగ లేకుండా చూసుకోవడం, దగ్గు, తుమ్ముల సమయంలో జాగ్రత్తలు పాటించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని తగ్గించవచ్చన్నారు. పిల్లల్లో అనారోగ్య లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా సమీప ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. వ్యాధి తీవ్రతను బట్టి వైద్యులు యాంటీబయాటిక్స్, అవసరమైన చికిత్స, ఆక్సిజన్ అందిస్తారని వివరించారు.నిమోనియాను నివారిద్దాం.. బాలల ప్రాణాలను కాపాడుదాం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని డాక్టర్ స్రవంతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీరామ, స్టాఫ్ నర్స్ వినీత, ఫార్మసిస్ట్ పర్వతాలు, ల్యాబ్ టెక్నీషియన్ అశోక్, ఏఎన్ఎంలు మధువాణి, శిరీష, కవిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అయ్యవారిపల్లి బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయాలి

అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఉపరిగడ్డ చందు నాయక్



తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 12: ఫరూక్ నగర్ అయ్యవారిపల్లిలో పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బ్రిడ్జి పనుల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డీఈ, ఏఈ, ఏఎన్‌సీ అధికారులకు సూచించారు.బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే అయ్యవారిపల్లితో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు రాకపోకల ఇబ్బందులు తొలగనున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు పరిష్కారం లభించనుంది.

పెండింగ్ పనులను నిర్లక్ష్యం చేయకుండా నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యపై స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చొరవ చూపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ఉపరిగడ్డ చందు నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరించిన ఎమ్మెల్యేకు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

రూ.6 కోట్ల పరిశ్రమ బూడిదపాలు.. నందిగామలో భారీ అగ్నిప్రమాదం

అనుపమ శ్రీకృష్ణ ప్లాస్టిక్ చైర్ పరిశ్రమలో అగ్నికీలలు

క్షణాల్లో వ్యాపించిన మంటలు.. పూర్తిగా దగ్ధమైన స్టాక్

మూడు ఫైర్ ఇంజన్లతో రాత్రి వరకు కొనసాగిన సహాయక చర్యలు

కార్మికులు క్షేమం.. తప్పిన ప్రాణనష్టం





తొలి అక్షరం/నందిగామ, నవంబర్ 12: ప్లాస్టిక్ పరిశ్రమలో చెలరేగిన అగ్నికీలలు భారీ నష్టాన్ని మిగిల్చాయి. నందిగామ మండల పరిధిలోని అనుపమ శ్రీకృష్ణ (రాజ్ కమల్) చైర్ తయారీ పరిశ్రమలో గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా మంటలు చెలరేగి పరిశ్రమను పూర్తిగా దహించివేశాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం సంభవించి ఉంటుందని కార్మికులు భావిస్తున్నారు. పరిశ్రమలో నిల్వ ఉన్న ప్లాస్టిక్ ముడిసరుకు, తయారైన కుర్చీలు, ఇతర సామగ్రి మంటలకు ఆహుతయ్యాయి. మంటల తీవ్రతకు దట్టమైన పొగ పరిసర ప్రాంతాలను కమ్మేయడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న షాద్‌నగర్ అగ్నిమాపక కేంద్రం సిబ్బంది మూడు ఫైర్ ఇంజన్లతో ఘటనా స్థలానికి చేరుకుని గంటల తరబడి శ్రమించి రాత్రి వరకు మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో సుమారు రూ.6 కోట్ల ఆస్తినష్టం జరిగినట్లు పరిశ్రమ యజమాని తెలిపారు. అదృష్టవశాత్తూ కార్మికులంతా ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడటంతో ప్రాణనష్టం తప్పింది. యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వీరబాబు వెల్లడించారు.

చంద్రకళ మృతిపై సమగ్ర విచారణ జరపాలి: పసుపుల ప్రశాంత్

- దక్కలి కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలి
- చంద్రకళ కుటుంబానికి రూ. ఆర్థిక సాయం, మూడు ఎకరాల భూమి ఇవ్వాలి



తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 12: శాతవాహన విశ్వవిద్యాలయంలో న్యాయ విద్య అభ్యసిస్తున్న దాకూరి చంద్రకళ అనుమానాస్పద మృతిపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపించాలని పసుపుల ప్రశాంత్ డిమాండ్ చేశారు. గురువారం షాద్‌నగర్ పెన్షనర్ భవన్‌లో చైతన్య మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చంద్రకళ సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. పేదరికాన్ని అధిగమించి ఉన్నత విద్య అభ్యసించిన చంద్రకళ మరణం వెనుక వాస్తవాలను వెలికితీయాలని కోరారు. షాద్‌నగర్‌లోని దక్కలి కులస్థులందరికీ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని, చంద్రకళ కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దక్కలి, సంచార జాతుల విద్యార్థులకు ప్రత్యేక విద్యా సహాయం అందించాలని సూచించారు. విశ్వవిద్యాలయాల్లో మహిళల భద్రత, కౌన్సెలింగ్ కేంద్రాలను బలోపేతం చేయాలని కోరారు. చంద్రకళ ఆశయాలను కొనసాగించడమే ఆమెకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: 200 మంది ఉద్యోగులకు పోలీసుల అవగాహన



ఎంఎస్ఎన్ కంపెనీలో సైబర్ నేరాల నివారణపై పోలీసుల అవగాహన కార్యక్రమం

ఓటీపీలు, బ్యాంకు ఖాతాల వివరాలు ఎవరికీ ఇవ్వొద్దు: ఇన్‌స్పెక్టర్ వీరబాబు



తొలి అక్షరం/నందిగామ, నవంబర్ 12: సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నందిగామ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వీరబాబు సూచించారు. నందిగామ పరిధిలోని ఎంఎస్ఎన్ కంపెనీలో గురువారం 200 మంది ఉద్యోగులకు సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్లు కొత్తకొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో పోలీసులమని, సీబీఐ అధికారులమని వీడియో కాల్స్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నారని, అలాంటి కాల్స్ పట్ల భయపడవద్దని సూచించారు. పోలీసులు వీడియో కాల్ ద్వారా ఎవరినీ అరెస్ట్ చేయరని స్పష్టం చేశారు. బ్యాంకు ఖాతాలను ఇతరులకు అద్దెకు ఇవ్వడం, ఓటీపీలు చెప్పడం, గుర్తుతెలియని లింకులు క్లిక్ చేయడం ప్రమాదకరమన్నారు. సంస్థల ఉన్నతాధికారుల పేరుతో వచ్చే డబ్బుల అభ్యర్థనలను ఫోన్ చేసి నిర్ధారించుకోవాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ సుశీల, పోలీసు సిబ్బంది పాల్గొని కరపత్రాలు పంపిణీ చేశారు. ఉద్యోగుల సందేహాలను నివృత్తి చేశారు.

కోటి దీపోత్సవానికి ఘనంగా భూమి పూజ

- నవంబర్ 26 నుంచి కోటి దీపోత్సవం.. ప్రారంభమైన ఏర్పాట్లు
- భక్తిశ్రద్ధలతో కోటి దీపోత్సవ భూమి పూజ కార్యక్రమం



తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 12: కోటి దీపోత్సవ కార్యక్రమానికి గురువారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. 2026 నవంబర్ 26, 27, 28, 29 తేదీల్లో నాలుగు రోజులపాటు నిర్వహించనున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి నిర్వహణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భూమి పూజ చేపట్టారు. భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో దీపోత్సవ ప్రాంగణంలో సందడి నెలకొంది. భూమి పూజతో ఉత్సవ ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. దీపోత్సవాన్ని భక్తుల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు సన్నాహాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు సింగారం శ్రీనివాస్, సింగారం యాదగిరి, నివాస్, ప్యాట అశోక్, బర్మలి జంగయ్య, కాసోజు వంశీకృష్ణ, ఎదిర రాజేష్ గౌడ్, ప్యాట జయ, శ్రీకాంత్, సన్నిధానం నరేందర్, అనురాధ, గంధం శ్రీనివాస్, అల్లం అనిల్ గౌడ్, శ్రీనివాస్ చారి, భరత, సింహారెడ్డి, మేడిగ దామోదర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతురాలైన నిరుపేద విద్యార్థినికి ఆర్థిక భరోసా

- మానవత్వానికి మారుపేరుగా నిలిచిన ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది
- 985 మార్కులతో ప్రతిభ కనబర్చిన చేబ్రోలు గౌతమికి రూ.12,500 ఆర్థిక చేయూత
- గౌతమి చదువుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి
- పేదరికం గౌతమి ఉన్నత విద్యకు అటంకం కాకూడదు



తొలి అక్షరం/ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 12 : కన్నవారి ప్రేమానురాగాలు, ఆప్యాయతలు దూరమైనా.. కష్టాలను ఎదురొడ్డి చదువునే తన జీవిత లక్ష్యంగా మలుచుకున్న ప్రతిభావంతురాలు చేబ్రోలు గౌతమి. కష్టాల కొలిమిలో ఆత్మవిశ్వాసంతో విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తూ ఇంటర్మీడియట్‌లో 1000 మార్కులకు గాను 985 మార్కులు సాధించి అసాధారణ ప్రతిభను చాటుకుంది. ఇలాంటి సమయంలో మానవత్వంతో స్పందించిన ఖమ్మం రైల్వే రక్షక దళం (ఆర్‌పీఎఫ్) ఇన్‌స్పెక్టర్ బుర్ర సురేష్ గౌడ్, ఆయన సిబ్బంది గురువారం గౌతమికి ఆర్థిక చేయూతనందించి ఆదర్శంగా నిలిచారు.ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రావినూతల గ్రామానికి చెందిన గౌతమి విద్యాభ్యాసం, వ్యక్తిగత అవసరాల నిమిత్తం ఇన్‌స్పెక్టర్ బుర్ర సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆర్‌పీఎఫ్ అధికారులు, సిబ్బంది సమష్టిగా రూ.12,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. 985 మార్కులతో ప్రతిభ కనబరిచిన గౌతమిని ఘనంగా సన్మానించి అభినందించారు. కేవలం ఆర్థిక సహాయం అందించడమే కాకుండా.. ఆమె విద్యాభవిష్యత్తుకు భరోసా కల్పించడం ప్రత్యేకతగా నిలిచింది.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ బుర్ర సురేష్ గౌడ్ మాట్లాడుతూ.. గౌతమి చదువును నిరంతరాయంగా కొనసాగించేందుకు భవిష్యత్తులోనూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఉన్నత విద్యను అభ్యసించే క్రమంలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు, ఆటంకాలు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ఆర్‌పీఎఫ్ సిబ్బంది తరఫున తమ వంతు సహాయం అందిస్తామని భరోసా కల్పించారు.ప్రతిభావంతురాలైన నిరుపేద విద్యార్థిని ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు దూరం కాకూడదు. ఆమె కలలు మధ్యలోనే ఆగిపోకుండా ఉండాలంటే సమాజంలోని దాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, సేవాభావం కలిగిన వ్యక్తులు, విద్యా సహాయానికి ముందుకొచ్చే సంస్థలు మానవతా దృక్పథంతో స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.ఒక్కరి చేయూత ఒక విద్యార్థిని జీవితాన్నే మార్చగలదు. గౌతమి ఉన్నత విద్యకు అవసరమైన ఆర్థిక సహాయం, విద్యా ఖర్చులు, ఇతర అవసరాలను గుర్తించి దాతలు ముందుకు వస్తే ఆమె భవిష్యత్తుకు గొప్ప భరోసా లభిస్తుంది.

ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ తమకు తోచినంత సహాయం అందించాలని, గౌతమి చదువు పూర్తయ్యే వరకు అండగా నిలవాలని మానవతావాదులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ బుర్ర సురేష్ గౌడ్, ఎస్ఐ పి. అనూష, ఏఎస్ఐ మోదీన్ షా, ఏఎస్ఐ రాంబాబు, ఏఎస్ఐ సలాం, కొండల్ రావు, పంది రాజు గౌడ్ తదితర ఆర్‌పీఎఫ్ సిబ్బందిని పలువురు అభినందిస్తున్నారు. విధి నిర్వహణతో పాటు సామాజిక బాధ్యతను గుర్తించి ఓ నిరుపేద విద్యార్థిని భవిష్యత్తుకు అండగా నిలవడం అభినందనీయమని ప్రశంసిస్తున్నారు.

మోత్కులగూడలో ఉచిత కంటి వైద్య శిబిరం

- గ్రామ ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- మోత్కులగూడ గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్



తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 12:
గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు నందిగామ మండలం మోత్కులగూడ గ్రామంలో ప్రత్యేక కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు డాక్టర్ అగర్వాల్స్ కంటి క్లినిక్ షాద్‌నగర్ వారి సహకారంతో శిబిరం నిర్వహించనున్నారు.ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు, కంటి ఒత్తిడి పరీక్షలు, కంటి శుక్లం (క్యాటరాక్ట్) పరీక్షలు చేయనున్నారు. కళ్లలో నీరు కారడం, మంట, చూపు మసకబారడం వంటి సమస్యలను గుర్తించి అనుభవజ్ఞులైన ఆప్టోమెట్రిస్టులు తగిన వైద్య సలహాలు, సూచనలు అందించనున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు కంటి పరీక్షలు చేయించుకోవాలని నిర్వాహకులు సూచించారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే పరీక్షలు చేయించుకోవడం ద్వారా చూపును కాపాడుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా ఫ్రేమ్‌తో పాటు లెన్సులు రూ.600 నుంచి అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శిబిరానికి హాజరుకావాలని సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ కోరారు.

అల్లరి నరేశ్ 'ఆల్కహాల్' విడుదల తేదీ ఖరారు..

సత్యతో కలిసి కామెడీ పంచేందుకు రెడీ



హాస్య నటుడు అల్లరి నరేశ్ మరోసారి ప్రేక్షకులను నవ్వించేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఆల్కహాల్' డిసెంబర్ 18న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ గురువారం ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా విడుదల తేదీని వెల్లడిస్తూ పోస్టు పెట్టింది.

గతేడాది విడుదలైన ఈ సినిమా టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచింది. ఇందులో అల్లరి నరేశ్ పాత్ర మద్యానికి పూర్తిగా దూరంగా ఉండే వ్యక్తిగా కనిపిస్తుంది. టీజర్‌లో సత్య, అల్లరి నరేశ్ మధ్య జరిగే సంభాషణలు నవ్వులు పూయించాయి. లక్షలు సంపాదిస్తున్నా ఎందుకు మద్యం తాగవని సత్య ప్రశ్నించగా.. సంపాదనకు, మద్యం తాగడానికి సంబంధమేంటని నరేశ్ ఎదురు ప్రశ్నిస్తాడు.


తాను మద్యం తాగకపోవడానికి కారణం చెబుతూ.. తాగితే తన నియంత్రణలో తాను ఉండలేనని, మద్యం తనను శాసించడం ఇష్టం లేదని అంటాడు. చివర్లో సత్య మద్యం మానేశానని చెప్పగా.. తన స్నేహితులు తాగుతారని నరేశ్ బదులివ్వడం, వారు తాగకపోతే తాగించేలా చేయమని చెప్పడం టీజర్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మెహర్ తేజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అల్లరి నరేశ్‌తో పాటు రుహానీ శర్మ, నిహారిక ఎన్ఎం, సత్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. గిరీశ్ కులకర్ణి, హర్షవర్ధన్, చైతన్య కృష్ణ, రవీంద్ర విజయ్, రఘుబాబు, వెంకటేశ్ కాకుమాను, కిరీటి, హరితేజ, సూర్య భగవాన్ దాస్, ఫ్లోరా జాకబ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

సినిమాకు గిబ్రాన్ సంగీతం అందిస్తుండగా, నేపథ్య సంగీత బాధ్యతలు చైతన్ భరద్వాజ్ చేపట్టారు. జిజు సన్నీ కెమెరా, నిరంజన్ దేవరమనే ఎడిటింగ్ అందిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.

నవ్వి స్తూనే ఆలోచింపజేసేలా..

'ఇడుపు కాయితం' టీజర్



విలక్షణ నటుడు ప్రియదర్శి, నూతన నటి నాగదుర్గ జంటగా నటిస్తున్న చిత్రం 'ఇడుపు కాయితం'. ప్రముఖ నిర్మాణ సంస్థలు సుకుమార్ రైటింగ్స్, బన్నీ వాస్ వర్క్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా టీజర్‌ను తాజాగా విడుదల చేశారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ సరదా కుటుంబ కథా చిత్రంపై టీజర్ అంచనాలను పెంచుతోంది.

ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు గారి మాటలతో ప్రారంభమైన ఈ టీజర్, శ్రీను (ప్రియదర్శి), శ్రీలత (నాగదుర్గ) పాత్రల మధ్య ప్రేమ, పెళ్లి ప్రస్తావన, వివాహ వేడుకలు, కుటుంబ సభ్యుల మధ్య జరిగే హాస్యభరిత సన్నివేశాలతో సరదాగా సాగింది. అయితే, తెలంగాణ మాండలికంలో 'ఇడుపు కాయితం' అంటే విడాకుల పత్రం అని అర్థం. పెళ్లి బంధంతో మొదలైన కథ, విడాకుల వరకు ఎందుకు వెళ్లిందనే ఆసక్తిని రేకెత్తించేలా టీజర్‌ను తీర్చిదిద్దారు. సంతోషంగా సాగిపోతున్న వీరి జీవితంలో ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయనేది కథలో కీలక అంశంగా కనిపిస్తోంది.తెలంగాణ జానపద సంగీతం, నృత్యంతో ఎంతో ప్రాచుర్యం పొందిన నాగదుర్గ ఈ సినిమాతో కథానాయికగా వెండితెరకు పరిచయం అవుతుండటం విశేషం. వంశీ రెడ్డి దొండపాటి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సురేశ్ బొబ్బిలి అందించిన సంగీతం ఇప్పటికే ప్రేక్షకులను ఆకట్టుకుంది. సినిమా నుంచి విడుదలైన 'శ్రీలత', 'గడప' పాటలతో పాటు దీపావళికి రిలీజ్ చేసిన ఎనర్జిటిక్ 'బరాత్ బీట్' పాటకు కూడా మంచి స్పందన లభించింది.

అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను డిసెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. సుకుమార్, బన్నీ వాస్ వంటి అగ్ర నిర్మాతలు అందిస్తున్న సినిమా కావడంతో 'ఇడుపు కాయితం'పై సినీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.

ఇద్దరు పిల్లల తల్లిగా సాయిపల్లవి

ఓకే బంగారం– చిత్రంలో నిత్యా మీనన్ పాత్రను ఎంతో అద్భుతంగా చూపించిన మణిరత్నం నుంచి ఇప్పుడు మరో అద్భుతమైన రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామా కాన్సెప్ట్ సినిమాగా రూపొందుతోంది. –ఇంజి వెల్లం– టైటిల్ తో రూపొందుతున్న ఈ సినిమాలో విజయ్ సేతుపతి లాంటి జాతీయ ఉత్తమ నటుడి సరసన సాయిపల్లవి కథానాయికగా నటిస్తోంది. ఆసక్తికరంగా ఈ చిత్రంలో సాయిపల్లవి గృహిణిగా, ఇద్దరు పిల్లలకు తల్లిగా నటిస్తోంది. కోల్ కత బ్యాక్ డ్రాప్ లో రూపొందిస్తున్న ఈ చిత్రానికి మణిరత్నం లాంటి స్టార్ డైరెక్టర్ రచన, దర్శకత్వం వహిస్తుండటంతో దీనిపై చాలా చర్చ సాగుతోంది. అయితే దర్శకదిగ్గజం ఈ ట్యాలెంటెడ్ నటి పాత్రను ఎలా మలిచారో అనే చర్చ కొనసాగుతోంది.మణిరత్నం తన సినిమాల్లో నాయకానాయికల మధ్య రొమాంటిక్ కోణాన్ని అద్భుతంగా ఆవిష్కరిస్తారు. అలాంటి ఆవిష్కరణలు గతంలో ఎన్నో. ఆయన సినిమాల్లో నాయికల పాత్రలు కేవలం గ్లామర్ కోసమే ఉండవు. కథను ముందుకు నడిపించే ఆత్మలా ఉంటాయి. –ఓకే బంగారం– చిత్రంలో నిత్యా మీనన్ పాత్ర ఒక అర్బన్ ఆర్కిటెక్ట్‌గా, రిలేషన్‌షిప్‌పై స్పష్టమైన అభిప్రాయాలున్న మోడరన్ అమ్మాయిగా ఎంత సహజంగా కనిపిస్తుందో, మనసు విరిగినప్పుడు అంతే తీవ్రంగా స్పందిస్తుంది. ఇప్పుడు –ఇంజి వెల్లం–లో సాయిపల్లవి పాత్రను కూడా అదే స్థాయిలో ఎలాంటి కృత్రిమత్వం లేని సహజమైన పాత్రగా మణిరత్నం మలచినట్లు తెలుస్తోంది.ఇప్పటివరకు సాయిపల్లవి ఎక్కువగా కాలేజీ స్టూడెంట్ గా డాన్సర్ గా లేదా స్వతంత్ర భావాలున్న యువతి పాత్రల్లోనే ఎక్కువగా మెప్పించారు. అయితే అందుకు భిన్నంగా పరిణతి చెందిన గృహిణిగా నటిస్తుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇద్దరు పిల్లల తల్లిగా నటించడం సవాల్ అయినా కానీ.. దానిని నిరూపిస్తుందనే నమ్మకం ఉంది. సాయి పల్లవి నిజానికి కళ్లతోనే భావాలను అద్భుతంగా పలికించగలదు గనుక ఈ పాత్రకు ప్లస్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక విజయ్ సేతుపతితో పోటీపడుతూ అద్భుతమైన నటనను కనబరిచేందుకు ఆస్కారం ఉంది. ఈ ఇద్దరి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ క్రేజీ చిత్రానికి ఎ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండటం మరో ప్రధాన ఆకర్షణ. –ఇంజి వెల్లం– ప్రపంచవ్యాప్తంగా 2027 జనవరి 29న థియేటర్లలో విడుదల కానుంది. నితీష్ తివారీ –రామాయణం–లో సీత పాత్రతో చర్చల్లో నిలిచిన సాయిపల్లవి తదుపరి మణిరత్నం సినిమాతో పాటు, అమరన్ దర్శకుడితో సినిమాలోను ఛాలెంజింగ్ పాత్రలు పోషిస్తుండటం ఆసక్తిని కలిగిస్తోంది.



అయ్యప్ప దయ వల్ల అందరం క్షేమంగా ఉన్నాం : శేఖర్ మాస్టర్

శంషాబాద్ ముచ్చింతల్ సమీపంలో శేఖర్ మాస్టర్ ప్రయాణిస్తున్న కారుకు ప్రమాదం

అతివేగంగా వచ్చిన పండ్ల లోడు లారీ కారును వెనుక నుంచి బలంగా ఢీకొట్టిన వైనం

ప్రమాద తీవ్రతకు పూర్తిగా నుజ్జునుజ్జైన కారు వెనుక భాగం



టాలీవుడ్ ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ ప్రయాణిస్తున్న కారుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఈ దుర్ఘటనలో ఆయనతో పాటు కారులో ఉన్న మరో ముగ్గురు ఎలాంటి గాయాలు లేకుండా సురక్షితంగా బయటపడ్డారు.మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న చిత్రం 'కాకా'లో ఒక పాటకు సంబంధించిన నైట్ షూటింగ్ ముగించుకుని, శేఖర్ మాస్టర్ తన బృందంతో కలిసి కారులో తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. శంషాబాద్ సమీపంలోని ముచ్చింతల్ వద్దకు చేరుకోగానే... ఉదయం సుమారు 6 గంటల ప్రాంతంలో వెనుక నుంచి అతివేగంగా వచ్చిన పండ్ల లోడు లారీ వీరి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు కారు వెనుక భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. అయితే, కారులోని శేఖర్ మాస్టర్‌తో పాటు ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు క్షేమంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఈ ప్రమాదంపై శేఖర్ మాస్టర్ ఒక వీడియో సందేశం ద్వారా స్పందిస్తూ... "కాకా సాంగ్ షూటింగ్ ని ముగించుకొని తిరిగి వస్తుంటే తెల్లవారుజామున 6 గంటలకు కారు యాక్సిడెంట్ కి గురైంది. కారు వెనక భాగం పూర్తిగా దెబ్బతింది. ఆ సమయంలో కారులో మేము నలుగురం ఉన్నాం.. అయ్యప్ప దయ వల్లే మాకు ఏమీ జరగలేదు. అందరూ నాకు ఏమైందో అని మెసేజ్ లు చేస్తున్నారు. నేను క్షేమంగా ఉన్నాను. మాతో పాటు ఉన్నవారు కూడా క్షేమంగా ఉన్నారు. ఈరోజు రాత్రికి కూడా షూటింగ్ ఉంది. దానికి బయల్దేరుతున్నాను" అని తెలిపారు.ఇటీవలే అయ్యప్ప స్వామి మాల ధరించిన శేఖర్ మాస్టర్.. స్వామివారి ఆశీస్సుల వల్లే ఇంతటి ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డామని భావోద్వేగంతో వెల్లడించారు.

నాని సినిమా టీంపై బాబు మోహన్ ఫైర్.. కర్మ ఫలం అంటూ సంచలన వ్యాఖ్యలు!



నాని హీరోగా నటించిన 'ది ప్యారడైజ్' సినిమా మేకర్స్‌పై సీనియర్ హాస్యనటుడు బాబు మోహన్ తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ చిత్ర యూనిట్ తనను అవమానించిందని, అందుకే వారికి 'కర్మ' తగిలి సినిమా బాక్సాఫీస్ వద్ద విఫలమైందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో బాబు మోహన్ ఈ విషయాలను వెల్లడించారు.సికింద్రాబాద్ నేపథ్యంలో తెరకెక్కిన 'ది ప్యారడైజ్' సినిమాలో ఓ ముఖ్యమైన పాత్ర కోసం చిత్ర యూనిట్ తనను సంప్రదించిందని బాబు మోహన్ తెలిపారు. "నాకు లుక్ టెస్ట్ చేశారు. మేకప్ వేసి, పలు రకాల కాస్ట్యూమ్స్ ప్రయత్నించారు. ఈ పాత్రకు మీరే సరిగ్గా సరిపోయారని మెచ్చుకున్నారు. షూటింగ్ మొదలైనప్పుడు కచ్చితంగా పిలుస్తామని చెప్పారు. కానీ ఆ తర్వాత వారి నుంచి ఎలాంటి సమాచారం రాలేదు" అని ఆయన వివరించారు.సినిమా విడుదలయ్యే వరకు తాను వారి నుంచి పిలుపు కోసం ఎదురుచూశానని, అయితే ఎలాంటి స్పందన రాలేదని బాబు మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఒకవేళ నన్ను ఆ పాత్రకు తీసుకోకపోయినా, కనీసం ఆ ఒక్క మాట చెప్పే మర్యాద పాటించాల్సింది. అది కూడా చేయకుండా అవమానించారు" అని ఆయన అన్నారు.చిత్రం బాక్సాఫీస్ వద్ద నిజాం ఏరియా మినహా మిగతా ప్రాంతాల్లో పెద్దగా ఆడలేదని, కథనం నెమ్మదిగా ఉందనే విమర్శలు వచ్చాయని బాబు మోహన్ చురకలు అంటించారు. పరిశ్రమలో తనను చాలామంది 'లక్కీ లెగ్'గా భావిస్తారని, గతంలో తాను లేని కొన్ని చిత్రాలు ఫ్లాప్ అయిన సందర్భాలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు ఈ సినిమాకు కూడా అదే జరిగిందని, వారికి కర్మ ఫలం దక్కిందని వ్యాఖ్యానించారు.శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, నాని హీరోగా వచ్చిన 'ది ప్యారడైజ్ ' చిత్రం విడుదలకు ముందు మంచి అంచనాలు రేపినప్పటికీ, ఆ తర్వాత ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. బాబు మోహన్ చేసిన ఈ వ్యాఖ్యలపై చిత్ర యూనిట్ ఇంకా స్పందించలేదు.

Editor Pastham Saidulu, Tholi Aksharam, PRGI No. TGMUL/25/A1386,Gmail: tholiaksharam@gmail.com , Printing : R.R. GRAPHICS, H.No. 1-8-747/11/45, Street No. 27, Near Sundaraiah Park, Nallakunta, Hyderabad, Cell No: 8074571329, Telangana State, India.